



# మనం

MANAM

చిత్తూరు । తిరుపతి

శుక్రవారం 12 జూన్ 2026

4 పేజీలు




## వెన్నుపోటుకు రెండేళ్లు.. చంద్రగిరిలో భారీ నిరసన



తిరుపతి రూరల్ జూన్11మనం న్యూస్:

ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, మోసపూరిత పాలన కొనసాగిస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమం నిర్వహించబడుతుంది.

ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి ధర్మరాజుల ఆలయం వద్ద నుంచి నిర్వహించే భారీ నిరసన ర్యాలీ, ధర్నాను విజయవంతం చేయాలని చంద్రగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు. చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

### శాంతిపురంలో వ్యవసాయ శాఖ భవనం, బస్సు షెల్టర్ ఏర్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన

2లో



రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా


# ఎన్నికైన కూటమి అభ్యర్థులు

**నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ ప్రకటన**

రాష్ట్రం నుంచి రాజ్యసభ సభ్యులుగా సానా సతీశ్, చింతకాయల విజయ్, భాష్యం రామకృష్ణ, లింగమనేని రమేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో నలుగురూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ ధ్రువీకరించింది. నాలుగు ఖాళీలకు నాలుగు నామినేషన్లే దాఖలు కావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించింది. అనంతరం ఎన్నికైన సభ్యులకు ధ్రువపత్రాలు జారీ చేసింది. రాష్ట్రం నుంచి నాలుగు రాజ్యసభ స్థానాలు ఖాళీకాగా ముగ్గురు టీడీపీ తరఫున, ఒకరు జనసేన తరఫున ఎన్నికయ్యారు.ఏపీ నుంచి ఖాళీ అయిన 4 రాజ్యసభ స్థానాలకు కూటమి ఒప్పందం మేరకు 4 రాజ్యసభ స్థానాల్లో 1 జనసేన, 3 టీడీపీకి ఖరారైన సంగతి తెలిసిందే. రాజ్యసభ అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ గడువు సోమవారంతో ముగిసింది. మంగళవారం నామినేషన్ల పరిశీలన, బుధవారం ఉపసంహరణకు చివరి తేదిగా గడువు పెట్టారు. చివరికి నాలుగు ఖాళీలకు నాలుగు నామినేషన్లే దాఖలవడంతో నేడు (గురువారం) ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈసీ ప్రకటించింది. పార్టీకి అండగా నిలిచిన భాష్యం రామకృష్ణ: విద్యావేత్త, భాష్యం విద్యాసంస్థల అధినేత రామకృష్ణ టీడీపీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీకి అన్ని విధాలా అండగా నిలిచారు. 2024లో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పార్టీ సంస్థాగత నిర్మాణం, శిక్షణ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. 2024 ఎన్నికల్లో గుంటూరు లోక్‌సభ టికెట్ ఆశించినా వివిధ కారణాలతో ఆయనకు దక్కలేదు. అయినప్పటికీ పార్టీని వీడకుండా సేవలందిస్తున్నారు. తాజాగా కూటమి టీడీపీ రాజ్యసభ సీటును భాష్యం రామకృష్ణకు కేటాయించింది.సానా సతీశ్‌కు మరో అవకాశం: కాకినాడకు చెందిన సానా సతీశ్ 2024 ఎన్నికల్లో లోక్‌సభ టికెట్ ఆశించినా రాలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక 2024 డిసెంబరులో మోపిదేవి వెంకటరమణారావు రాజీనామాతో జరిగిన రాజ్యసభ ఉప ఎన్నికలో సతీశ్ ఎన్నికయ్యారు. ఏడాదిన్నర మాత్రమే ఎంపీగా ఉన్నందున, సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని మరోసారి అవకాశం ఇచ్చారు.

ఉద్దేశంతో చింతకాయల విజయ్‌కు : బీసీ సామాజికవర్గానికి అవకాశం ఇవ్వడంతో పాటు యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో అధిష్ఠానం చింతకాయల విజయ్‌ను ఎంపిక చేసింది. విజయ్ తండ్రి అయ్యన్నపాత్రుడు శాసనసభాపతిగా ఉన్నా, టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో విజయ్ పార్టీకి చేసిన సేవలు ఆయన ఎంపికకు కలిసొచ్చాయి. 2024 ఎన్నికల్లో అనకాపల్లి లోక్‌సభ టికెట్ ఆశించినా అప్పటి రాజకీయ సమీకరణాల వల్ల దక్కలేదు. తన కుమారుడికి రాజ్యసభకు అవకాశం ఇవ్వాలని అయ్యన్నపాత్రుడు ఈసారి గట్టిగా కోరడంతో ఆ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకొని విజయ్‌కు ఛాన్స్ ఇచ్చారు.పవన్ ఆలోచనలకు ఆకర్షితులైన లింగమనేని రమేశ్ : జనసేన రాజ్యసభ అభ్యర్థిగా లింగమనేని రమేశ్ పేరు పార్టీ అధిష్ఠనం ఎంపిక చేసింది. లింగమనేనికి పార్టీతో 2015 నుంచి అనుబంధం ఉందని పవన్ రాజకీయ కార్యదర్శి హరిప్రసాద్ తెలిపారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలనే పవన్ ఆలోచనలకు లింగమనేని ఆకర్షితులయ్యారన్నారు. 2019 ఎన్నికల్లో ప్రతికూల ఫలితాలు వచ్చినా లింగమనేని, పవన్ వెంటే ఉన్నారని గుర్తు చేశారు. ఓర్పుతో ఉన్నవారికి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పించామన్నారు. నేతల కులమతాలు పట్టించుకోకుండా అవకాశం కల్పించామని తెలిపారు. ఇదే సూత్రాన్ని రాజ్యసభ అభ్యర్థి ఎంపికలోనూ పవన్ అనుసరించారని హరిప్రసాద్ స్పష్టం చేశారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్



తిరుమల,జూన్ 11,మనం న్యూస్:ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ గురువారం ఉదయం తిరుమలలో శ్రీవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయ మహా ద్వారం వద్ద టీటీడీ ఈవో ఎం.రవిచంద్ర,అదనపు ఈవో వెంకయ్య చౌదరి, ఆలయ అర్చకులు వారికి ఘన స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో మూలవిరాట్టు శ్రీ వేంకటేశ్వర స్వామిని దర్శించుకుని, వకుళమాతను, ఆనంద నిలయ విమాన వేంకటేశ్వరుని, భాష్యకార్ల సన్నిధిని, యోగ నరసింహ స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేద పండితులు రాష్ట్ర గవర్నర్ కు వేదాశీర్వచనం అందించగా ఈవో ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి, డిప్యూటీ ఈవోలు లోకనాథం, భాస్కర్, వీజీవోలు సురేంద్ర, గిరిధర్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## తిరుపతి, దామినేడులో జరుగనున్న సభ ఏర్పాట్లను హోం మంత్రి పరిశీలించిన



- రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి పరిశీలించిన చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు

చిత్తూరు :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటై రెండేళ్లు పూర్తయిన సందర్భంగా తిరుపతి వేదికగా భారీ 'సంక్షేమం' (విజయోత్సవ) బహిరంగ సభను కూటమి ప్రభుత్వం నిర్వహించ తలపెట్టింది. ఈనేపథ్యంలో తిరుపతిలోని దామినేడులో జరుగనున్న సంక్షేమ సభ ఏర్పాట్లను గురువారం హోం మంత్రి శ్రీమతి అనిత గారు, జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు శ్రీ అనగానీ సత్యప్రసాద్ గారు, రాష్ట్ర ముఖ్య మంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ శ్రీ పెందుర్తి వెంకటేష్ గారు, చంద్రగిరి ఎమ్మెల్యే శ్రీ పులివర్తి నాని గారు, తిరుపతి ఎమ్మెల్యే శ్రీ ఆరణి శ్రీనివాసులు గారు,తుడా చైర్మన్ శ్రీ డాలర్ దివాకర్ రెడ్డి గారు, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గారు పరిశీలించారు.

# తిరుపతిలో రెండేళ్ల అభివృద్ధి సంక్షేమంపై జరిగే భారీ బహిరంగ సభకు కుప్పం నుంచి తరలిరండి

- నరసింహా యాదవ్



కుప్పం జూన్ 11 మనం న్యూస్ : తిరుపతిలో జరుగుతున్న రెండు సంవత్సరాల నమ్మకం,సంక్షేమం,అభివృద్ధి,లపై జరిగే భారీ బహిరంగ సభను జయప్రధం చేయాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ కోరారు.గురువారం కుప్పం నియోజకవర్గంలోని మండలాల్లో స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు.ఈసందర్భంగా తిరుపతి లో జరిగే కూటమి ప్రభుత్వం బహిరంగ సభకు కుప్పం నియోజకవర్గం నుండి భారీ స్థాయిలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు తిరుపతి కి తరలిరావాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ కోరారు,గత రెండు రోజుగా కుప్పంలోనే మకాం వేసిన నరసింహ యాదవ్ తెలుగు దేశం పార్టి క్యాడను సమాయత్తం చేశారు.అనంతరం కుప్పం పార్టీ ఆఫీసులో జరిగిన విలేకరులతో సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్సార్ సిపి ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమంలోముందుందన్నారు. తిరుపతిలో జరిగే సమావేశానికి కుప్పం నియోజకవర్గం సమన్మయకర్తగా తనను పంపారన్నారు. అందరూ సమన్వయంతో తిరుపతి సమావేశానికి నియోజకవర్గ మొత్తం నుంచి శుక్రవారం ఉదయం ఐదు గంటలకు భారీ స్థాయిలో బయలుదేరి రావాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశం మేరకు తాను తిరుపతి సమావేశానికి కుప్పం ఇన్చార్జిగా వచ్చానన్నారు. గురువారం కుప్పంలోని మండలాల్లోనూ పర్యటించి సమావేశానికి జన సమీకరణ చేశామన్నారు.రాష్ట్రంలో మునుపెన్నడూ లేని విధంగా అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు చేశామని వాటిని ప్రజలకు తెలియజేయడానికి తిరుపతిలోభారీ బహిరంగసభను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో విజయవాడ,వైజాగ్, తిరుపతి మూడు చోట్ల నిర్వహించాలనుకున్నారని, అయితే వైజాగ్ లో జరిగిన ఘోర విపత్తు వలన అన్నింటిని రద్దు చేసుకొని ఒక తిరుపతిలో మాత్రమే నిర్వహిస్తున్నామన్నారు. ఈసభకుముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, రాష్ట్ర మంత్రి, యువ నాయకులు నారా లోకేష్ బాబు,బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, రాష్ట్ర మంత్రివర్గం మొత్తం,రాష్ట్ర స్థాయినాయకులుపాల్గొంటారన్నారు. కావున కుప్పం నియోజకవర్గము నుంచి భారీ స్థాయిలో బహిరంగ సభకు తరలిరావాలని నరసింహ యాదవ్ కోరారు.ఈసమావేశంలో ఆర్ టిసి వైఎస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ పై ఆరోపణలు అవాస్తవం




తిరుపతి మే 11 మనం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల భక్తి విషయంలో తీసుకున్న నిర్ణయాలపై వైసిపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన మెగా డీఎస్సీ పైచేసిన ఆరోపణలు ఆవాస్తవమని సాక్షాదారాలతో సహా నిరూపిస్తున్నామని రాష్ట్ర శాప్ చైర్మన్ రవి నాయుడు నిరూపించారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అందరికీ అర్హత లేకున్నా అదనపు సర్టిఫికెట్లను అందజేశారని అది కూడా వాళ్ళ అప్లికేషన్లో లక్ క్వాలిఫికేషన్ ను పొందుపరచలేదని ప్రతిదీనికి కారణాలు ఉన్నాయని సాక్షాదారాలతో నిర్మిస్తున్నారని తెలిపారు ఈ కార్యక్రమంలో తిరుపతి తాతయ్య గుంట గంగమ్మ దేవస్థానం ఆలయ చైర్మన్ మైనర్ మహేష్ యాదవ్ టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## నూతన శకానికి నాంది కూటమి మహాసభ

- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం

తిరుపతి ప్రెస్ క్లబ్ మే 11 మనం న్యూస్ : నూతన నవసకానికి నాంది నేడు జరగబోయే మహాసభ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాలసుబ్రమణ్యం అన్నారు. గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో జరిగిన సమావేశానికి రాష్ట్ర మహిళా కార్యవర్గ కార్యదర్శి పుష్పావతి యాదవ్ అధ్యక్షత వహించారు. స్థానిక టిడిపి నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వం రెండేళ్లు పాలనలో జరిగిన అభివృద్ధి అలాగే జరగబోయే రాష్ట్ర అభివృద్ధి పై జరగబోయే సభను నవసకానికి నాంది రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పథకాలను రాష్ట్ర అభివృద్ధిని కొనియాడుతూ గత ప్రభుత్వంలో జరిగిన దోపిడీలను దుర్మార్గులను తెలియజేస్తూ నేడు జరగబోవు మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూరా సుధాకర్ రెడ్డి, బి జె కృష్ణ యాదవ్, బుల్లెట్ రమణ తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రూ.1.49 కోట్లతో నిర్మించిన సిమెంట్ రోడ్లు ప్రారంభం

- గుడిపాల మండలంలో అన్ని గ్రామాలకు రోడ్లు, లైట్లు, నీళ్లు
- ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్



గుడిపాల : గుడిపాల మండలంలో అన్ని గ్రామాలకు రోడ్లు, లైట్లు, నీళ్ల అందించే లక్ష్యంతో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. గురువారం గుడిపాల మండలంలో పేయనపల్లి, మొగరాలపల్లి, చీలాపల్లి, బసవాపల్లి పంచాయతీల్లో రూ.1.49 కోట్లతో నిర్మించిన సిమెంట్ రోడ్లను ప్రారంభించారు. ఆరుల్ పురం రోడ్డు నుండి పేయనపల్లి రోడ్డు వరకు రూ.8లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డు, రూ.25లక్షలతో నిర్మించిన చీలాపల్లి రోడ్డు నుండి రాసనపల్లి కాలనీ వరకు వయా సర్దార్ మిట్ట రోడ్డు, రూ.1.01కోట్లతో నిర్మించిన మొగరాలపల్లి రోడ్డు నుంచి రెడ్డిగుంట ఎస్టీ కాలనీ, నక్కలపల్లి ఎస్టి కాలనీలకు రోడ్లను, రూ.15 లక్షలతో నిర్మించిన కట్టకిందపల్లె హౌసింగ్ లేఔట్ లో సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గుడిపాల మండల ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. గతంలో ఎన్నడూ జరిగనట్లుగా మండలంలోని మారుమూల గ్రామాలకు తారురోడ్లు నిర్మించాం, గ్రామాల్లో వీధులకు సిమెంట్ రోడ్లు వేస్తున్నామని చెప్పారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకాలంలో విత్తనాలు, ఎరువులు సరఫరా చేయాలని ఎమ్మెల్యే వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గురువారం పేయనపల్లి స్వర్ణ గ్రామ సచివాలయం వద్ద రైతులకు యూరియా పంపిణీ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ గోల్ల హరి, ఎంపీడీవో శిరీష, తహశీల్దారు శ్రీనివాసులు, మండలం తెదేపా అధ్యక్షులు సుబ్బానాయుడు, గురజాల చెన్నకేశవుల నాయుడు, ధన సింగ్, బాల సుబ్రహ్మణ్యం యాదవ్, ప్రతాప్ నాయుడు, బాలాజీ నాయుడు, శరత్, దీప, అనిల్, హేమాద్రి నాయుడు, ఎంపీటీసీ సభ్యులు, మాజీ సర్పంచులు, కూటమి పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్క ఉద్యోగం ఇవ్వలేని జగన్ డీఎస్సీ పై నిందలా! ఆనంద్ గౌడ్



తిరుపతి రూరల్ జూన్11మనం న్యూస్వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తన అధికారంలో ఉండంగా ఒక్క టీచర్ ఉద్యోగం ఇవ్వకుండా నేడు మెగాడిఎస్సి పై అనవసర నిందలు చేస్తున్నాడని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్ జగన్ తీరుపై తీవ్ర స్థాయిలో విడిచిపడ్డారు డీఎస్సీ పై బహిరంగ చర్చకు వచ్చే దమ్ము ధైర్యం వైకాపా పార్టీ ఉందా అని ఆయన ప్రశ్నించారు ఆధారాలుంటే కోర్టుకెళ్లాలి తప్ప అనవసర రాద్ధాంతం ఆరోపణలు చేయడం తగ్గదు ఆయన హితోపలికారు అదేవిధంగా కొనసాగితే తెలుగు యువత ఆధ్వర్యంలోమెగా డీఎస్సీ లో కోపం వచ్చిన అభ్యర్థులతో కలిసి నీ ఇంటిని ముట్టడిస్తామని వారు పిలుపునిచ్చారు స్పోర్ట్స్ కోట గురించి జగన్మోహన్ రెడ్డి వైకాపా పార్టీ చేస్తున్నవి పూర్తిగా నిరాధారమైన ఆరోపణలని సందర్భంగా కొట్టి పారేశారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి వారం నంచే నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ, వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు ఓర్వలేక బురదజల్లేందుకు గొడ్డలి బ్యాచ్ ఏకైక లక్ష్యంగా పెట్టుకుంది.నిరుద్యోగులకు ఎలాగైనా ఉద్యోగాలు రాకూడదనే దుర్బుద్ధితో డీఎస్సీ పై 240 కోర్టులో కేసు వేశారని వేశారు... గౌరవ న్యాయస్థానాలు ప్రభుత్వ విధానాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో 0గొడ్డలి పార్టీకి కోర్టులో చంప దెబ్బలు తగిలాయని ఆధారాలు లేని ఆరోపణలతో, విష ప్రచారం మొదలుపెట్టారని మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఉద్యోగం సంపాదించిన వేలాది మంది నిరుద్యోగుల శ్రమనీ, వారి తల్లదండ్రుల కష్టాన్నిఅవమానించేలా ఉంది.



## విజయోత్సవ సభ ను జయప్రదం చేయండి.

- టీడీపీ పీలేరు నియోజకవర్గం పరిశీలకులు ఎం. సుబ్బయ్య

కలికిరి జూన్ 11 మనం న్యూస్ : కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భం పురస్కరించుకుని తెలుగు దేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తిరుపతి నగరం దామినీడు లో శుక్రవారం తలపెట్టిన వార్షికోత్సవ విజయోత్సవ సభను జయప్రదం చేయాలని ట్రైబల్ అడ్వైజర్ కమిటీ మెంబర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ పరిశీలకులు ఎం సుబ్బయ్య పిలుపునిచ్చారు. పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కలికిరి టీడీపీ కార్యాలయం నల్లారి అమరనాథరెడ్డి భవన్ లో పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్షులు, కలికిరి మండల అధ్యక్షులు ఎస్. కే షాబుద్దీన్, గుర్రంకొండ మండల అధ్యక్షులు నాయిని జగదీష్, కేవీకే పల్లి మండల అధ్యక్షురాలు గీతాంజలి, కలకడ మండల అధ్యక్షులు ప్రభాకర్ నాయుడు, వాల్మీకిపురం మండల అధ్యక్షులు దామోదర్ రెడ్డి, పీలేరు మండల అధ్యక్షులు శ్రీ కాంత్ రెడ్డి తో గురువారం సమావేశం నిర్వహించారు. పీలేరు నియోజకవర్గం నుండి విజయోత్సవ సభకు 120 వాహనాలు సిద్ధం చేసినట్లు తెలిపారు. కలికిరి మండలం నుండి 25 వాహనాలు, గుర్రంకొండ మండలం నుండి 20, కలకడ మండలం నుండి 20, పీలేరు మండలం నుంచి 20, వాల్మీకిపురం మండలం నుంచి 20, కేవీ పల్లి నుండి 15 వాహనాలు, మండల కేంద్రాల నుండి విజయోత్సవ సభకు బయలుదేరెందుకు సిద్ధం చేసినట్లు వివరించారు. టిడిపి కార్యకర్తలు, నాయకులు, నల్లారి అభిమానులు ప్రజలు ఉదయం 6 గంటలకు మండల కేంద్రాలకు చేరుకోవాలని కోరారు. మండల కేంద్రాల నుండి విజయోత్సవ సభకు వెళ్లనున్నట్లు తెలిపారు.

## యోగాతో ఆరోగ్యంతో పాటు మానసికోల్లాసం

- తహసిల్దార్ షేక్ సయ్యద్ అహ్మద్.



కలికిరి జూన్ 11 మనం న్యూస్ :దైనందిన జీవితంలో ప్రతి రోజు యోగాసనాలు వేయడం వలన ఆరోగ్యం తో పాటు మానసికోల్లాసం కలుగుతుందని తహసిల్దార్ షేక్. సయ్యద్ అహ్మద్ మరియు ఎంపీడీవో భానుమూర్తి రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మరియు అన్నమయ్య జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కలికిరి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం ఎంపీడీవో భాను మూర్తి రావు కలికిరి గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి జి అశోక్ కలికిరి అభివృద్ధి కమిటీ చైర్మన్ రెడ్డి వారి యోగేష్ రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, అన్ని గ్రామ పంచాయతీల పీడిఓలు, సిబ్బంది, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. వారిచే పి.టి మాస్టర్ గంట పాటు యోగాసనాలు చేయించారు. యోగా ప్రాముఖ్యత ను వివరించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రతిరోజు అరగంట పాటు యోగాసనాలు చేయడం ద్వారా ఆరోగ్యం తో పాటు మానసిక ఉల్లాసం ఉత్సాహం పొంది పని ఒత్తిడి నుండి ఉపశమనం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల గ్రామ స్థాయి అధికారులు, టీడీపీ మండల ఉపాధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదానానికి విరాళామందించిన దాతలు





పూతలపట్టు జూన్ 11 మనం న్యూస్:శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థాన నిత్య అన్నదానకి లక్ష116 రూపాయలు దాత ఐరాల మండలం పుల్లూరుకు చెందినఎర్రక్క, గణేష్ విరాళం అందించారు అదేవిధంగా దేవస్థానం నిత్య అన్నదానానికి కర్నూలు వాసులుగోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులు 1,01,120 కుటుంబ సభ్యులు విరాళాన్ని అందించారువీరికి దర్శన ఏర్పాటు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఆలయ సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, రవి, తదితరులు ఉన్నారు.

## రాత్రికి రాత్రే ప్రభుత్వ భూమిలో వెలసిన కూసాలు.

- భూ కబ్జాను అడ్డుకున్న సిపిఎం.. అధికారులు అండదండలతోనే భూ కబ్జాలు
- సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు



మదనపల్లె, జూన్ 13,మనం న్యూస్:జిల్లా కేంద్రంలో ప్రభుత్వ భూములు కబ్జాల పర్వం కొనసాగుతోందని, మదనపల్లి మండలంలో భూ బాగోతం యథేచ్ఛగా సాగుతోందని, కంచే చేను మేసిన చందంగా ప్రభుత్వ భూములు కాపాడాల్సిన రెవిన్యూ అధికారులు, రాజకీయ నాయకులతో కుమ్మక్కై భూములు దురాక్రమణకు శ్రీకారం చుట్టారని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ధ్వజం ఎత్తారు. గురువారం కోళ్ళబైలు గ్రామం సర్వే నెంబర్ 529 లో రాత్రికి రాత్రే కూసాలు నాటి రెండు ఎకరాలు కబ్జా చేసిన స్థలాన్ని సందర్శించి నిరసన తెలిపారు. జిల్లా కేంద్రం అయిన తర్వాత ప్రభుత్వం భూములను రికార్డులు తారుమారు చేసి కాజెయ్యడం, ఆ భూమిని లేఅవుట్‌గా చూపించడం, ప్లాట్లు వేసి విక్రయాలు చేయడం లాంటి ఆక్రమణలు జోరుగా జరుగుతోందని వివరించారు. గత ప్రభుత్వ హయాంలోనూ, ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనూ ఈ భూబాగోతం దర్జాగా సాగుతున్నా పట్టించుకునే నాథుడే లేడని వాపోయారు. రియల్ ఎస్టేట్ మాఫియాకు అధికారపార్టీ నాయకులు, రెవెన్యూ అధికారుల అండదండలు పుష్కలంగా ఉండడంతో భూములు చెరపట్టే కార్యక్రమం నిరంతరాయంగా కొనసాగుతూ వస్తోందని దుయ్యబట్టారు. భూ ఆక్రమణలను అడ్డుకోవాల్సిన రెవెన్యూ అధికారులు సైతం దందాల్లో భాగస్వాములు కావడం కారణంగా అడ్డులేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు జానెడు ఇంటి జాగా కోసం గుడిసెలు వేసుకుంటే బెదిరింపులకు పాల్పడి, దాడులు చేసే అధికార యంత్రాంగం భూ కబ్జా దారులకు వంత పాడటం దుర్మార్గం అన్నారు. భూ కబ్జాలపై సమగ్ర సర్వే నిర్వహించాలని, మదనపల్లి మండలం లోని బి.కె.పల్లి, కోళ్లబైలు, బసినికొండ గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయో లెక్క తెల్చాలని డిమాండ్. భూ ఆక్రమణల తొలగింపు చర్యలు చేపట్టాలని, రాత్రికి రాత్రే కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐటీయూసీ నాయకులు కృష్ణమూర్తి, సిపిఎం నాయకులు నాగరాజు, మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

### శాంతిపురంలో వ్యవసాయ శాఖ

# భవనం, బస్సు షెల్టర్ ఏర్పాట్లపై క్షేత్రస్థాయి పరిశీలన

- అధికారులతో కలిసి పర్యటించిన కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమ్మత్



శాంతిపురం మండలం జూన్ 11 మనం న్యూస్:రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రజలకు మెరుగైన ప్రభుత్వ సేవలు అందుబాటులో ఉండేలా అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్న కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమత్ శాంతిపురంలో క్షేత్రస్థాయి పర్యటన నిర్వహించారు.మొదటగా శాంతిపురంలోని వ్యవసాయ శాఖ కార్యాలయ భవనాన్ని పరిశీలించిన కడ ప్రాజెక్ట్ డైరెక్టర్, ప్రస్తుతం భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో కార్యాలయ నిర్వహణకు అనుకూలంగా లేదని గుర్తించారు.అనంతరం వ్యవసాయ శాఖ కార్యకలాపాలు అంతరాయం లేకుండా కొనసాగేందుకు ప్రస్తుతం ఉన్న నీటిపారుదల శాఖ (ఇరిగేషన్) భవనాన్ని వ్యవసాయ శాఖ వినియోగానికి కేటాయించాలని నిర్ణయించారు.వ్యవసాయ శాఖకు సంబంధించిన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ పరికరాలు ఇతర సామగ్రి నిల్వ చేసేందుకు ఆ భవనం అనుకూలంగా ఉండటంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.ఇక నీటిపారుదల శాఖ కార్యాలయ నిర్వహణ కోసం శాంతిపురం ఎంపీడీవో కార్యాలయంలో ఖాళీగా ఉన్న గదులను కేటాయించి అవసరమైన కార్యాలయ స్థలాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రెండు శాఖల కార్యకలాపాలు ప్రజలకు ఇబ్బందులు లేకుండా సమర్థవంతంగా కొనసాగేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

అనంతరం శాంతిపురం జంక్షన్ సమీపంలో కొత్త బస్సు షెల్టర్ ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రయాణికులు,విద్యార్థులు ప్రజలు వర్షం, ఎండ నుంచి రక్షణ పొందే విధంగా అనువైన ప్రదేశంలో బస్సు షెల్టర్ నిర్మించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మరింత సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలు కల్పించేందుకు అవసరమైన చర్యలను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమ్మత్ , మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ శాఖల సేవల మెరుగుదల ప్రజా సౌకర్యాల అభివృద్ధికి కడ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు.ఈ పర్యటనలో ఆర్డీఓ,వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు,స్థానిక నాయకులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# టీటీడీ ఆధ్వర్యంలో విజయవంతంగా "యోగ - టీటీడీ ఆరోగ్యానంద" కార్యక్రమం

- 17 కేంద్రాల్లో ప్రతిరోజూ యోగాభ్యాసం
- జూన్ 21 అంతర్జాతీయ యోగ దినోత్సవానికి ఘన ఏర్పాట్లు




తిరుపతి(టిటిడి), జూన్ 11,మనం న్యూస్:ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం, ఉద్యోగుల్లో శారీరక-మానసిక దృఢత్వం పెంపొందించాలనే లక్ష్యంతో టీటీడీ నిర్వహిస్తున్న "యోగ–టీటీడీ ఆరోగ్యానంద" కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. జూన్ 7 నుంచి 21వ తేదీ వరకు జరుగుతున్న ఈ ప్రత్యేక యోగ శిక్షణలో టీటీడీ ఉద్యోగులు, విద్యార్థులు, విశ్రాంత ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొంటూ యోగాసనాలను అభ్యసిస్తున్నారు.

**14 రోజుల పాటు యోగ శిక్షణ**

టీటీడీ ఛైర్మెన్ బీఆర్ నాయుడు, ఈవో ముద్దాడ రవిచంద్ర ఆదేశాల మేరకు ఉద్యోగులు, విద్యార్థులు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవడంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిరక్షణకు దోహదపడేలా 14 రోజులపాటు ప్రతిరోజూ గంటసేపు యోగాభ్యాసాన్ని నిర్వహిస్తున్నారు.టీటీడీ జేఈవో డా. ఎ. శరత్ పర్యవేక్షణలో తిరుపతిలోని 17 కేంద్రాల్లో యోగ శిక్షణ కొనసాగుతోంది. పరిపాలనా భవనం, ఎస్వీ ఆయుర్వేద కళాశాల, స్విమ్స్, బర్డ్ క్యాంపస్, శ్వేత క్యాంపస్, ఎస్వీ సంగీత నృత్య కళాశాల, శ్రీ గోవిందరాజస్వామి ఆలయం, ఎస్వీ ఆర్ట్స్ కళాశాల, ఎస్‌జీఎస్ ఆర్ట్స్ కళాశాల, ఎస్వీడబ్ల్యూ డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలలు, ఎస్వీ జూనియర్ కళాశాల, శ్రీ కోదండరామస్వామి హైస్కూల్, ఎస్వీ గర్ల్స్ హైస్కూల్, వినాయకనగర్, గోవిందరాజనగర్, ఎల్.ఎస్. నగర్ క్వార్టర్స్ ప్రాంతాల్లో ప్రతిరోజూ యోగాభ్యాసం నిర్వహిస్తున్నారు.

**యోగతో మానసిక ప్రశాంతత శారీరక దృఢత్వం**

నిత్య యోగాభ్యాసం ద్వారా ఉద్యోగులు మానసిక ఒత్తిడిని అధిగమించి భక్తులకు మరింత సమర్థవంతంగా సేవలందించగలరని టీటీడీ భావిస్తోంది. యోగ సాధన శారీరక దృఢత్వం, మానసిక వికాసం, ఏకాగ్రత, అంతర్గత చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణకు కూడా ఎంతో దోహదపడుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమ సమన్వయ బాధ్యతలను టీటీడీ సాంఘిక సంక్షేమ శాఖ నిర్వహిస్తోంది. తిరుపతిలోనే కాకుండా టీటీడీకి చెందిన పలు స్థానిక ఆలయాల్లో కూడా ఉద్యోగులు ప్రతిరోజూ యోగాసనాలు చేసేలా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

**యోగ పోటీలు యోగ దినోత్సవ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణ**

అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 7న తిరుపతి మహతి ఆడిటోరియంలో "యోగ–టీటీడీ ఆరోగ్యానంద" కార్యక్రమాన్ని ప్రారంభించారు. జూన్ 18, 19, 20 తేదీలలో యోగ పోటీలను నిర్వహించనుండగా, జూన్ 21న టీటీడీ పరిపాలనా భవనంలోని పరేడ్ గ్రౌండ్‌లో అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలను భారీ ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో తొలి ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్‌కు శ్రీకారం

- రూ.100 కోట్ల పెట్టుబడితో అత్యాధునిక పైలట్ శిక్షణ కేంద్రం ఏర్పాటు
- శంకుస్థాపన చేసిన ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి



తూర్పుగోదావరి జిల్లా, మధురపూడిలో జార్విస్ ఏవియేషన్ అకాడమీ ఆధ్వర్యంలో 100 కోట్ల రూపాయలు వ్యయంతో అత్యాధునిక ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ (ఎఫ్‌టీఓ) ఏర్పాటు చేస్తున్నట్లు రాజమహేంద్రవరం పార్లమెంట్ సభ్యురాలు దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే తొలి ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్‌గా ఇది నిలవబోతుందని ఆమె పేర్కొన్నారు.గురువారం మధురపూడిలో జార్విస్ ఏవియేషన్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పైలట్ ట్రైనింగ్ సెంటర్‌కు భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురంధరేశ్వరి మాట్లాడుతూ దేశ విమానయాన రంగ అభివృద్ధిలో ఇది ఒక కీలక ముందడుగు అని అన్నారు. సుమారు ఆరు నెలల్లో ఈ శిక్షణ కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. తొలి దశలో సుమారు 30 మంది శిక్షణార్థులకు శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. 2014లో దేశంలో 74 విమానాశ్రయాలు మాత్రమే ఉండగా, గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం వాటి సంఖ్యను 166కు పెంచిందన్నారు. ఉడాన్ పథకం ద్వారా విమాన ప్రయాణాన్ని సామాన్య ప్రజలకు కూడా అందుబాటులోకి తీసుకువచ్చినట్లు వివరించారు.

గతంలో దేశంలో ఆరు విమానయాన సంస్థలు ఉండగా ప్రస్తుతం వాటి సంఖ్య తొమ్మిదికి చేరిందని తెలిపారు. విమానాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో నైపుణ్యం కలిగిన పైలట్ల అవసరం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ పైలట్ ట్రైనింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా దశల వారీగా సుమారు 500 మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పించబడతాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన శిక్షణ రంగానికి ఇది కొత్త దిశానిర్దేశం చేస్తుందని, రాష్ట్ర యువతకు ప్రపంచ స్థాయి అవకాశాలను అందిస్తుందని పేర్కొన్నారు. దేశంలో విమానయాన రంగం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో శిక్షణ పొందిన పైలట్ల అవసరం గణనీయంగా పెరుగుతోందన్నారు. ప్రస్తుతం డీజీసీఏ అనుమతితో దేశవ్యాప్తంగా కేవలం 35 ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్లు మాత్రమే పనిచేస్తుండగా, అవి సంవత్సరానికి సుమారు 1,100 మంది పైలట్లకు మాత్రమే శిక్షణ అందిస్తున్నాయని తెలిపారు. దేశీయ విమానయాన సంస్థలు వేలాది కొత్త విమానాలను కొనుగోలు చేస్తున్న తరుణంలో రానున్న సంవత్సరాల్లో 25 వేల నుంచి 30 వేల మంది కొత్త పైలట్ల అవసరం ఏర్పడనుందని పేర్కొన్నారు. ఈ అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్‌లోనే తొలి ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్‌ను మధురపూడిలో ఏర్పాటు చేయడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు. జార్విస్ ఏవియేషన్ అకాడమీ ఆధ్వర్యంలో రూ.100 కోట్ల పెట్టుబడితో అత్యాధునిక శిక్షణా మౌలిక వసతులు, డైమండ్ డీఏ-40, డీఏ-42 శిక్షణ విమానాలతో కూడిన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఏడాది కనీసం 100 మంది పైలట్లను తీర్చిదిద్దే లక్ష్యంతో ఈ సంస్థ పనిచేయనున్నదని, దీంతో రాష్ట్ర యువతకు ప్రపంచ స్థాయి శిక్షణతో పాటు విస్తృత ఉపాధి అవకాశాలు లభిస్తాయని పురంధరేశ్వరి పేర్కొన్నారు. సెప్టెంబర్ తొలి వారంలో శిక్షణ విమానాలు చేరుకున్న అనంతరం డీజీసీఏ అనుమతులు పూర్తిచేసుకుని పూర్తి స్థాయి కార్యకలాపాలు ప్రారంభమవుతాయని ఆమె తెలిపారు.ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ విమానయాన రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు ఇది చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. యువతకు అత్యున్నత స్థాయి శిక్షణను అందిస్తూ రాష్ట్రాన్ని విమానయాన రంగంలో ముందంజలో నిలిపే ప్రాజెక్టుగా ఇది నిలుస్తుందన్నారు. రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లాలో ఇలాంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు రావడం గర్వ కారణమన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడమే కాకుండా మధురపూడి ప్రాంతం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతుందని చెప్పారు.జార్విస్ ఏవియేషన్ అకాడమీ చైర్మన్ ఫణీంద్ర మాట్లాడుతూ రాజమహేంద్రవరం మధురపూడి విమానాశ్రయం ఫ్లైట్ ట్రైనింగ్‌కు అత్యంత అనువైన ప్రదేశమని తెలిపారు. విమానయాన రంగ నిపుణులు, పరిశ్రమకు చెందిన ప్రముఖుల ఆధ్వర్యంలో జార్విస్ ఏవియేషన్ అకాడమీ స్థాపించబడిందన్నారు. దేశంలో ప్రస్తుతం శిక్షణ పొందిన పైలట్ల కొరత తీవ్రంగా ఉందని, ఇండిగో, ఎయిర్ ఇండియా వంటి సంస్థలు సుమారు 2,000 కొత్త విమానాలకు ఆర్డర్లు ఇచ్చాయని పేర్కొన్నారు. పరిశ్రమ అంచనాల ప్రకారం రానున్న దశాబ్దంలో 25 వేల నుంచి 30 వేల మంది కొత్త పైలట్ల అవసరం ఏర్పడనుందని తెలిపారు.

తొలి ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ నిర్మాణానికి జరిగిన శంకుస్థాపన కార్యక్రమంలో రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, జార్విస్ ఏవియేషన్ అకాడమీ చైర్మన్ ఫణీంద్ర, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, బత్తుల బలరామకృష్ణ, రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ, ఎయిర్‌పోర్ట్ అథారిటీ డైరెక్టర్ కె. ప్రీత, విమానయాన శాఖ అధికారులు, పరిశ్రమ ప్రతినిధులు, ప్రసన్నకుమార్, శశికాంత్ రామినేని, శిక్షణ నిపుణులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# శరీర ధారుఢ్యానికి క్రీడలు ఎంతో ముఖ్యం

- క్రీడలు ఆరోగ్యానికి దోహదం
- టీడీపీ యువ నాయకుడు బొండా సిద్దార్థ

శరీర ధారుఢ్యానికి క్రీడలు ఎంతో ముఖ్యమని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తనయుడు యువ నాయకుడు బొండా సిద్ధార్థ అన్నారు.ఎన్. వి.ఎస్.ఎల్.ఎం శర్మ మొదటి మెమోరియల్ ఏపీ, టిజి బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ అజిత్ సింగ్ నగర్ ఎమ్.కె బేగ్ హై స్కూల్ అవరణలో గత రెండు రోజులుగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు తనయుడు యువ నాయకుడు బోండా సిద్ధార్థ పాల్గొని టోర్నమెంట్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలచిన జట్టుకు బహుమతులు అందజేశారు.

ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు తనయుడు యువ నాయకుడు బోండా సిద్ధార్థ పాల్గొని ఎన్.వి.ఎస్. ఎల్. ఎన్ శర్మ మెమోరియల్ ఏపీ, టిజి శర్మ జ్ఞాపకార్థం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వాహకులను సిద్దార్థ అభినందించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు వి వెంకటేశ్వరరావు, చీఫ్ అంపైర్ ఎమ్. వి.ఎన్. రాజు, ఎస్. మురళీ కృష్ణ, స్కూల్ ప్రధానోపాధ్యాయులు మైనం హుస్సేన్,ఆర్గనైజింగ్ సెక్రటరీ కె రాజేంద్రబాబు, ఎస్. వి.రావు,టీడీపీ నాయకులు ఎస్. కె గౌసియా,రాజానా బంగారు నాయుడు,బుదాల సురేష్,మరకా శ్రీనివాసరావు, లుర్దు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్వీయూ స్నాతకోత్సవంలో డాక్టరేట్ పట్టా అందుకున్న తెలుగు ఉపాధ్యాయురాలు డాక్టర్. గల్లా మాధవీ లత.

బంగారుపాలెం జూన్ 11 మనం న్యూస్:చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయురాలు గా పనిచేస్తున్న డాక్టర్ గల్లా మాధవీలత శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం (ఎస్వీయూ) లో గురువారం ఘనంగా నిర్వహించిన స్నాతకోత్సవంలో డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టాను అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో జరిగిన స్నాతకోత్సవ కార్యక్రమంలో ఎస్వీయూ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ టాటా నరసింహారావు, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం. భూపతి నాయుడు సమక్షంలో ఆమెకు డాక్టరేట్ పట్టా ప్రదానం చేశారు.విద్యారంగంలో సేవలందిస్తూ పరిశోధన రంగంలో విశిష్ట ప్రతిభ కనబరిచిన డాక్టర్. గల్లా మాధవీ లత డాక్టరేట్ పట్టా అందుకోవడం పట్ల కుటుంబ సభ్యులు, సహచర ఉపాధ్యాయులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె తన పరిశోధన విజయానికి సహకరించిన మార్గదర్శకులు, అధ్యాపకులు, కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తూ డాక్టరేట్ పట్టా సాధించడం విశేషమని పలువురు అభినందించారు.

## కమ్మదూర్ షేక్ నబి రసూల్ వినియోగదారుల సేవలు చిరస్మరణీయం: జి. సురేష్ కుమార్



అనంతపురం, జూన్ 11: వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం జీవితాంతం కృషి చేసిన కమ్మదూర్ షేక్ నబి రసూల్ సేవలు చిరస్మరణీయమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య (CAPCO) చైర్మన్ జి. సురేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం అనంతపురంలోని షేక్ నబి రసూల్ నివాసంలో ఆయన పార్థివ దేహానికి జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య వైస్ చైర్మన్ కళ్యాణదుర్గం కిషోర్ చౌదరి, జిల్లా సభ్యులు శేషాద్రితో కలిసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో జి. సురేష్ కుమార్ మాట్లాడుతూ, షేక్ నబి రసూల్ వినియోగదారులలో అవగాహన పెంపొందించేందుకు అనేక చైతన్య కార్యక్రమాలు, సదస్సులు నిర్వహించారని తెలిపారు. ఆయన కృషి ఫలితంగా అనంతపురం జిల్లా వినియోగదారుల సంఘం రాష్ట్ర స్థాయిలో ప్రత్యేక గుర్తింపు పొందిందన్నారు. వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన నబి రసూల్ సేవలు అందరికీ ఆదర్శప్రాయమని కొనియాడారు. రాష్ట్రవ్యాప్తంగా వినియోగదారుల సంఘాలను మరింత బలోపేతం చేసి, ప్రజల హక్కుల పరిరక్షణ కోసం సమాఖ్య కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. వినియోగదారుల ఉద్యమాన్ని రాష్ట్ర స్థాయిలో మరింత విస్తరించి, ప్రజల్లో చట్టపరమైన అవగాహన పెంపొందించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.

## స్వర్ణ ఆంధ్ర 2047 – P4 పేదరిక నిర్మూలన ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు



స్వర్ణ ఆంధ్ర 2047 లక్ష్యాల్లో ఒకటైన పేదరిక నిర్మూలన ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ లో భాగంగా యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన మరియు ఆర్థిక సాధికారత ప్రధాన లక్ష్యాలుగా నిర్దేశించబడ్డాయని ఆమె పేర్కొన్నారు. ఈ లక్ష్యాల సాధనలో భాగంగా అమరా హాస్పిటల్, తిరుపతి ఆధ్వర్యంలో నర్సింగ్ అసిస్టెంట్ శిక్షణ కార్యక్రమం ప్రారంభించబడుతోందని తెలిపారు. ఆరోగ్య రంగంలో ఆసక్తి కలిగిన యువతకు నాణ్యమైన శిక్షణతో పాటు భవిష్యత్తులో స్థిరమైన ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఈ కార్యక్రమం రూపొందించబడిందని వివరించారు.

### కార్యక్రమం ముఖ్యాంశాలు

- 2 సంవత్సరాల సమగ్ర శిక్షణ
- శిక్షణ కాలంలో నెలవారీ స్టైపెండ్
- ఆధునిక వైద్య సదుపాయాల్లో ప్రాక్టికల్ అనుభవం
- శిక్షణ అనంతరం ఉద్యోగ అవకాశాలు
- పరిశ్రమ ప్రమాణాలకు అనుగుణమైన నైపుణ్యాభివృద్ధి
- గ్రామీణ మరియు ఆర్థికంగా వెనుకబడిన యువతకు ప్రాధాన్యత

### అర్హతలు

- 8వ తరగతి ఉత్తీర్ణత
- వయస్సు: 16 – 20 సంవత్సరాలు
- సేవాభావం మరియు నేర్చుకోవాలనే ఆసక్తి

తిరుపతి నియోజకవర్గంలోని యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఆరోగ్య రంగంలో తమ కెరీర్‌ను నిర్మించుకోవాలని కమిషనర్ శారదా దేవి పిలుపునిచ్చారు.

మరిన్ని వివరాల కోసం సంప్రదించండి: CVAP టీమ్ – రాజశేఖర్ 88867 47853

## దామినేడు కూటమి ప్రభుత్వరెండేళ్ల విజయోస్తభను జయప్రదంచేయండి

● మండల అధ్యక్షులు, ఎన్. వెంకటరమణ, కార్యదర్శి, కామరాజ్ నాయక్ పిలుపునిచ్చార





రామకుప్పం జూన్11( మనం న్యూస్): రామకుప్పం మండల తెదేపా పార్టీ కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా "2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి – సంక్షేమం" పేరిట చంద్రగిరి నియోజకవర్గంలోని దామినేడు ప్రాంతంలో జూన్ శుక్రవారం బారిబహిరంగ సభ ను విజయవంతం చేయాలని రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్. వెంకటరమణ, కార్యదర్శి కామరాజ్ నాయక్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు ఈ మహాసభకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ, ఎలక్ట్రానిక్స్ మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ హాజరై ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నట్లు వారు వెల్లడించారు.రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు వివరించే ఈ మహాసభకు మండలంలోని ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు, యువత, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవాలకు దామినేడు వేదిక కానుంది. ప్రతి ఒక్కరూ పాల్గొని ఈ మహాసభను దిగ్విజయం చేయాలనిమండల అధ్యక్షులు ఎన్. వెంకటరమణ, కార్యదర్శి కామరాజ్ నాయక్ కోరారు.

## శ్రీవారి భక్తసేవకు వచ్చే వైద్య సేవ నిపుణుల వసతి సౌకర్యాలపై జేఈవో డా. ఎ. శరత్ పరిశీలన

● సకాలంలో ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



తిరుపతి(టిటిడి),జూన్ 11,మనం న్యూస్:శ్రీవారి భక్తులకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు రానున్న శ్రీవారి వైద్య సేవ నిపుణుల కోసం కేటాయించిన అతిథి గృహాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాట్లను వేగవంతంగా పూర్తి చేయాలని టీటీడీ జేఈవో డా. ఎ. శరత్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం సంబంధిత అధికారులతో కలిసి వసతి కేంద్రాలను ఆయన పరిశీలించారు.ఈ నెల 17వ తేదీన తొలి విడత వైద్య నిపుణులు రానున్న నేపథ్యంలో వశిష్ఠ అతిథి గృహం, ఆయుర్వేద కళాశాల అతిథి గృహం, స్విమ్స్ అతిథి గృహాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు.వైద్యులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా భక్తులకు సేవలందించే విధంగా వసతి గృహాల్లో పరిశుభ్రత, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం తదితర మౌలిక వసతులను సమృద్ధిగా కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీటీడీ ఎస్ఈలు మనోహరం, వేంకటేశ్వర్లు, ముఖ్య వైద్యాధికారి డాక్టర్ కుసుమ కుమారి, ఎస్వీ గోశాల డైరెక్టర్ డా. ఏవీఎన్ శివకుమార్, బర్డ్ సూపరింటెండెంట్ వెంకట రెడ్డి, టీటీడీ మరియు స్విమ్స్ అధికారులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ కూటమి ప్రభుత్వ బహిరంగ సభ సందర్భంగా తిరుపతి నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు, మళ్లింపులు.

తిరుపతి క్రైమ్,జూన్ 11,మనం న్యూస్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రివర్యులు మరియు ఇతర ప్రముఖులు నేడు(12-06-2026) తిరుపతి నగరంలో నిర్వహించబడనున్న "2 ఏళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో, ప్రజల భద్రత, సౌకర్యం మరియు ట్రాఫిక్ సజావుగా సాగేందుకు ఉదయం 08.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు ప్రత్యేక ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేయబడనున్నవి.ప్రజలు, ప్రయాణికులు మరియు వాహనదారులు క్రింది ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించి పోలీసు శాఖకు సహకరించవలసిందిగా కోరడమైనది. చిత్తూరు వైపు నుండి వచ్చే వాహనాలు: ఒమేగా హాస్పిటల్ – చెర్లోపల్లి – జూపార్క్ – గరుడ సర్కిల్ – నంది సర్కిల్ – లీలామహల్ – కరకంబాడి మార్గం ద్వారా ప్రయాణించవలెను. మదనపల్లి వైపు నుండి వచ్చే వాహనాలు: పీలేరు – రంగంపేట – శ్రీనివాస మంగాపురం – చెర్లోపల్లి – జూపార్క్ – గరుడ సర్కిల్ – నంది సర్కిల్ – ఫ్లైఓవర్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకోవలెను. ఆర్టీసీ బస్టాండ్ నుండి బెంగళూరు వైపు వెళ్లే వాహనాలు: ఫ్లైఓవర్ – నంది సర్కిల్ – గరుడ సర్కిల్ – జూపార్క్ – చెర్లోపల్లి – ఒమేగా హాస్పిటల్ మార్గం ద్వారా ప్రయాణించవలెను. కడప వైపు నుండి వచ్చే వాహనాలు: ట్టపుట్టాలమ్మ దేవాలయం – కరకంబాడి – మంగళం – లీలామహల్ మార్గం ద్వారా ఆర్టీసీ బస్టాండ్‌కు చేరుకోవలెను: - నెల్లూరు, నాయుడుపేట వైపు నుండి వచ్చే వాహనాలు.వాజ్‌పేయి జంక్షన్ – ఓల్డ్ రేణిగుంట చెక్‌పోస్ట్ – రమణ విలాస్ సర్కిల్ – కట్టపుట్టాలమ్మ దేవాలయం – కరకంబాడి – మంగళం – లీలామహల్ – ఆర్టీసీ బస్టాండ్ మార్గం ద్వారా ప్రయాణించవలెను. చెన్నై, పుత్తూరు వైపు నుండి వచ్చే వాహనాలు.గాజులమండ్యం సర్కిల్ – ఓల్డ్ రేణిగుంట చెక్‌పోస్ట్ – నారాయణాద్రి హాస్పిటల్ – బ్లిస్ సర్కిల్ మార్గం ద్వారా తిరుపతి నగరంలోకి ప్రవేశించవలెను.- ప్రజలకు విజ్ఞప్తివాహనదారులు ముందస్తుగా తమ ప్రయాణాన్ని ప్రణాళిక చేసుకొని సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలి.ట్రాఫిక్ నియంత్రణలో విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలి.ప్రజల సౌకర్యార్థం అమలు చేస్తున్న ఈ ట్రాఫిక్ మళ్లింపులకు సహకరించి కార్యక్రమం విజయవంతానికి తోడ్పడాలి.అత్యవసర సేవలు, అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు మరియు ఇతర అత్యవసర సేవల వాహనాలకు పై ట్రాఫిక్ మళ్లింపులు వర్తించవు.

## మామిడి గుజ్జు పరిశ్రమలను పరిశీలించిన జిల్లా ఉద్యాన అధికారి , జి.సతీష్,

● ఉద్యాన సహాయసంచాలకు, కోటేశ్వరరావు

బంగారుపాళ్యం జూన్ 11. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం నల్లగాంపల్లి దగ్గర గల సన్ గోల్డ్ ప్రాసెస్డ్ ఫుడ్స్ లిమిటెడ్ ను మామిడి గుజ్జు పరిశ్రమలను జిల్లా ఉద్యాన శాఖ అధికారి జి సతీష్, ఉద్యాన సహాయ సంచాలకులు కోటేశ్వరరావు గురువారం సందర్శించి పరిశీలించారు.ట్రాక్టర్లు లు వెయిటింగ్ లో లేకుండా చూసుకోవాలని, ఏ రోజు ధర ఆ రోజు ఫ్యాక్టరీ దగ్గర డిస్ప్లే చేయాలని సూచించారు, రైతుల వద్ద సరైన ధరకే కొనుగోలు చేయాలని వారు సూచించారు.ఉద్యాన అధికారిని, సాగరిక పాల్గొన్నారు

## రెండేళ్ల సంక్షేమ - అభివృద్ధి పాలన విజయోత్సవ సభను విజయవంతం చేయండి.

● శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి.



శ్రీకాళహస్తి, జూన్ 11,మనం న్యూస్:ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తిరుపతి సమీపంలోని దామినేడు వద్ద రేపు 12వ తేదీన నిర్వహించనున్న భారీ బహిరంగ విజయోత్సవ సభను విజయవంతం చేయాలని శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకట సుధీర్రెడ్డిపిలుపునిచ్చారు.రాష్ట్రంలో గత రెండేళ్లుగా అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించే ఉద్దేశంతో ఈ ప్రతిష్టాత్మక సభను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ సభకు ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, కూటమి అగ్రనేతలు హాజరుకానున్నారని తెలిపారు.రాష్ట్ర భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల మద్దతు మరింత బలపడేలా ఈ విజయోత్సవ సభలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## 7వ, 8వ, 9వ ఇంటర్మీడియట్ మిగిలిలి ఉన్న కాలీలలకు ఆహ్వానం

● అర్హులైన విద్యార్థులు దరఖాస్తులకు ఆహ్వానం
● ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మునిస్వామినాయక్



రామసముద్రం, జూన్ 11 మనం న్యూస్ :రామసముద్రం మండలం, దిన్నెపల్లి ఏపీ మోడల్ తరగతులకు స్కూల్‌లో 2026-27 విద్యా సంవత్సరానికి మిగిలి ఉన్న 7వ, 8వ, 9వ తరగతులు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ మునిస్వామి నాయక్ తెలిపారు. ఈ నెల 10 నుంచి 20వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని చెప్పారు. 7వ నుంచి 9వ తరగతి ప్రవేశాల కోసం జూన్ 24న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు వెల్లడించారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల ఎంపిక జాబితాను జూన్ 25న ప్రకటిస్తామని తెలిపారు. అనంతరం జూన్ 26న సర్టిఫికెట్ల పరిశీలన చేపట్టి ప్రవేశాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు స్థానిక, స్థానికేతర అభ్యర్థులతో మిగిలిన సీట్లను భర్తీ చేయనున్నట్లు వివరించారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వెంటనే దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

## ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన 120 మందికి పరీక్షలు



చౌడేపల్లి జూన్ 11 మనం న్యూస్: మండల కేంద్రమైన చౌడేపల్లి సంత గేటు వద్ద నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 120 మంది వైద్య పరీక్షలు నిర్వహించినట్లు పంచాయతీ కార్యదర్శి శివకుమార్ తెలిపారు జిల్లా ఆంధ్ర శాఖ తిరుపతి అరవింద కంటి ఆసుపత్రి సంయుక్తంగా నిర్వహించిన వైద్య శిబిరంలో 21 మంది శస్త్ర చికిత్సకు ఎంపికైనట్లు ఆయన వివరించారు వారందరికీ ఉచిత రవాణా భోజన వసతి కల్పించి శస్త్ర చికిత్సను నిర్వహించనున్నట్లు తెలిపారు తిరుపతి అరవింద కంటి ఆసుపత్రి వైద్యనిపుణులు రోగులు పాల్గొన్నారు

## కాణిపాకంలో జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో యోగేంద్ర కార్యక్రమం.

పూతలపట్టు జూన్ 11 మనం న్యూస్:శ్రీ స్వయంభు వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం ఉదయం 7 గంటలకు నుండి 8 గంటల వరకు ఆలయము ఆవరణలో జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో యోగేంద్ర కార్యక్రమాలలో, నిర్వహించడం జరుగుతుందని ఆలయ ఈవో పెంచల కిషోర్ ప్రకటన తెలియజేశారుఈ కార్యక్రమాలలో జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ, పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళి మోహన్, ఆలయ చైర్మన్ మని నాయుడు, ఆలయ ఈ.వో పెంచల కిషోర్, పాల్గొంటారని తెలిపారు ఎలక్ట్రానిక్ పత్రిక విలేకరులు కార్యక్రమానికి హాజరు .

## ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్

● పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలి: జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్




తిరుపతి టౌన్, జూన్ 11, మనం న్యూస్ : తిరుపతి జిల్లా దామినేడు లో నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటించనున్న సందర్భంగా పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం మధ్యాహ్నం హోం మంత్రి అనిత, జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు అనగానీ సత్యప్రసాద్, రాష్ట్ర ముఖ్య మంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమల్ల ప్రసాద్ రావు, శాప్ చైర్మన్ రవి నాయుడు, తుడా చైర్మన్ సి దివాకర్ రెడ్డి తో కలిసి పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఈనెల 12 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తిరుపతి జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో పర్యటనకు సంబంధించి విధులు కేటాయించిన అధికారులు తమ విధులు సమన్వయంతో నిర్వహించాలన్నారు. ముఖ్యమంత్రి పర్యటన ప్రదేశాలలో భద్రత ఏర్పాట్లు ను పకడ్బందీగా చేయాలని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ వారు స్పెషలిస్ట్ డాక్టర్లు ఏర్పాటు, సేఫ్ రూమ్ ఏర్పాటు, అధునాతన లైఫ్ సపోర్ట్ అంబులెన్స్, ఫైర్ సేఫ్టీ, హెలిపాడ్ వద్ద బారికేడ్ ఏర్పాటు, నిరంతరాయ విద్యుత్ తదితర ఏర్పాట్లపై విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు.

## గురుజాల చెన్నకేశవులు పుట్టినరోజు నాయకులు మధ్య అడ్డ రాసిన జరిగింది



గుడిపాల : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకురాలు, జీజేఎం చారిటబుల్ ఫౌండేషన్ డైరెక్టర్ గురజాల చెన్నకేశవుల నాయుడు గారి జన్మదిన వేడుకలు గురువారం గుడిపాల మండల వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఆయా గ్రామాల పరిధిలో కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. పేయనపల్లి, మొగరాలపల్లి, సీకే పల్లి, కట్టకిందపల్లి, బసవాపల్లి, నరహరిపేట గ్రామాలకు గ్రామాల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గారు, గురజాల చెన్నకేశవుల నాయుడు గారు కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో గుడిపాల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు

## జగన్ మామయ్యతో అక్షరాభ్యాసం



జగన్ మామయ్యతో అక్షరాభ్యాసం చేయించుకోవాలని ఓ బుడతడు వాళ్ళ తల్లిదండ్రులను పట్టుబట్టాడు. ఆ విషయం తెలుసుకొన్న బాబు తల్లిదండ్రులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలవాలని గట్టి నిర్ణయం తీసుకున్నారు. ఇటీవల జగన్మోహన్ రెడ్డి విశాఖ జిల్లా పర్యటనలో భాగంగా సదరు విద్యార్థి తండ్రి హుస్సేన్ గన్నవరం వద్ద కలుసుకొని జగన్మోహన్ రెడ్డి చేతితో పలకపై బలపంతో అక్షరాభ్యాసం చేశారు. దీంతో ఆవిద్యార్థి మొహంలో ఆనందం అంతా ఇంతా కాదు. ఇక స్కూల్కి వెళ్తానని విద్యార్థి బదులు ఇచ్చాడు.



## నరేంద్ర దామోదర దాస్ మోడీ పేరున రుద్రాభిషేకం, రాహుకేతు పూజలు.

శ్రీకాళహస్తి, జూన్ 11,మనం న్యూస్: భారతీయ జనతా పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర దామోదర దాస్ మోడీ పేరున శ్రీకాళహస్తిశ్వరాలయం లో గురువారం రుద్రాభిషేకం, రాహుకేతు పూజలు నిర్వహించారు. దేశ చరిత్రలో అత్యధిక కాలం నిరంతరాయంగా దేశ ప్రధానమంత్రిగా పరిపాలించిన ఘనతను సాధించిన మోడీ నాయకత్వం వర్ధిల్లాలని కోలా ఆనంద్ కోరారు. అపారమైన ప్రజాదరణకు ప్రధాని నరేంద్ర దామోదర దాస్ మోడీ నేటికి 4,400 రోజుల సుదీర్ఘ సేవయే నిదర్శనమని మోడీ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ యావత్తు భారతావని దేశం కోసం, ధర్మం కోసం, దేశ అభివృద్ధి కోసం ఆయన బాటలో నడవాలని యువత ఆదర్శంగా పనిచేయాలని కోలా ఆనంద్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కొండేటి గోపాల్, మండల అధ్యక్షులు వేడం కృష్ణయ్య, బాగీతి వెంకటేష్, పార్టీ నాయకులు జీవి అమర్నాథ్, చాగణం శైలజా, రామ్ ఉమా సింగ్, పుణ్యం డిల్లీ కుమార్ రెడ్డి, మద్దు వాసు యాదవ్, కన్నా వెంకటేశ్వర్లు, దక్కిలి శివ, గోవర్ధన్, వెంకటగిరి హరి, తానికొండ్ల భరత్ నాయుడు, యశ్వంత్, సురేష్ , చెందు, రమేష్ నాయుడు, నాని తదితరులు పాల్గొన్నారు.

## పగటిపూట కూడా వెలుగుతున్న వీధి దీపాలు

● ముచ్చువోలు పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం



శ్రీకాళహస్తి రూరల్, జూన్ 11, మనంన్యూస్: శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని ముచ్చువోలు గ్రామంలో వీధి దీపాలు పగలు, రాత్రి అనే తేడా లేకుండా నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. విద్యుత్ పొదుపు చేయాల్సిన ప్రభుత్వ నిబంధనలు ఇక్కడ తుంగలో తొక్కుతున్నారు. పగటిపూట కూడా లైట్లు వెలుగుతుండటం వల్ల పెద్ద ఎత్తున విద్యుత్ వృథా అవుతోందని, ప్రభుత్వ ధనం దుర్వినియోగం అవుతోందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయమై స్థానికులు పలుమార్లు పంచాయతీ సిబ్బందికి, అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ వారిలో ఎలాంటి చలనం లేదని గ్రామస్థులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, నిరంతరం వెలుగుతున్న వీధి దీపాలను అరికట్టేలా చర్యలు తీసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ముచ్చువోలు ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఘోర రోడ్డు ప్రమాదం. మహిళ కూలీ మృతి. 8 మందికి తీవ్ర గాయాలు.



కలికిరి జూన్ 11 మనం న్యూస్ :సోమల వయా కలకడ రహదారి పై కలికిరి పట్టణానికి సమీపంలో కలకడ రోడ్డులో గురువారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. చిన్నమండెం నుండి కలికిరి కి వ్యవసాయ పనుల నిమిత్తం విచ్చేసిన కూలీలు పని ముగించుకుని ఆటో లో తిరుగుప్రయాణమయ్యారు. కలకడ మార్గంలో సీఎస్ఆర్ కళ్యాణమండం సమీపంలో కి ఆటో చేరుకోగానే ఎదురుగా ఇన్నోవా కారు వేగంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో ఆటో ముందు భాగం నుజ్జునుజ్జైంది. ఆటో లో ప్రయాణిస్తున్న ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందింది. 8 మంది కూలీలు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని 108 సహాయం తో క్షతగాత్రులను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. పూర్తి వివరాలు పోలీసుల విచారణలో తెలియాల్సిఉంది.

## కూటమి రెండేళ్ల సంబరాలకు తరలిరండి.

● రావెళ్ల మునిరాజ నాయుడు.



తొట్టంబేడు, జూన్ 11,మనం న్యూస్:కూటమి ప్రభుత్వం ఏర్పడి విజయవంతంగా రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగాశుక్రవారం ఉదయం 10:30 గంటలకు తిరుపతిలో నిర్వహించబోయే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కూటమి నేతలు పిలుపునిచ్చారు. ఈ సభకు తొట్టంబేడు మండలం నుండి ప్రజలను, కార్యకర్తలను భారీ సంఖ్యలో తరలించేందుకు 12 ప్రత్యేక బస్సులను సిద్ధం చేశారు. సభకు వెళ్లే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వివిధ రూట్లలో ఇంచార్జ్‌లను నియమించినట్లు పేర్కొన్నారు. కాసరం రూట్‌కు రాఘవులు, చీయవరానికి కృష్ణయ్య, చోడవరానికి మునిరాజ, పిల్లమేడుకు చలపతి, శంకరయ్య, భార్గవ్, పొనతనేరికి మురళీనాయుడు, పూడికి పూడి శేషయ్యనాయుడు, బసవయ్యపాలెనికి ఏజీపీ కమల్ కుమార్, కన్నలికి చిన్నసింగమాల గురప్ప, పొయ్యకు గుమ్మడిగుంట శంకర్ నాయుడు, తొట్టంబేడుకు సింగిల్ విండో చైర్మన్ భాస్కర్, తంగేడుపాలెనికి చెంగాల్రాయుడు, మరియు కంచనపల్లి,చిట్టత్తూరు గ్రామాలకు బాలాజీ లను ఇంచార్జ్‌లుగా నియమించారు. ప్రతి బూత్ నుండి 20-30 మందిని ఎంపిక చేసి ఈ బస్సులకు అనుసంధానం చేయాలని కోరారు. సభకు తరలివచ్చే వారందరూ నేటి ఉదయం 9:30 గంటల కల్లా బైపాస్ రోడ్డుకు చేరుకోవాలని బస్సులు, కార్లన్నింటినీ ఒకేసారి కాన్వాయ్‌గా తిరుపతికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు. క్లస్టర్ ఇంచార్జ్ జయచంద్ర నాయుడు, కొన్నలి రమేష్ పర్యవేక్షణలో ఈ ఏర్పాట్లు జరుగుతున్నాయని, ఎలాంటి సందేహాలున్నా వారిని సంప్రదించి, అందరూ కలిసి ఈ సభను జయప్రదం చేయాలని మునిరాజా నాయుడు కోరారు.

## వెన్నుపోటుకు రెండేళ్లు.. చంద్రగిరిలో భారీ నిరసన

తిరుపతి రూరల్ జూన్11మనం న్యూస్:ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి, మోసపూరిత పాలన కొనసాగిస్తున్న కూటమి ప్రభుత్వ వైఖరికి వ్యతిరేకంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమం నిర్వహించబడుతుంది.ఈ కార్యక్రమంలో భాగంగా చంద్రగిరి ధర్మరాజుల ఆలయం వద్ద నుంచి నిర్వహించే భారీ నిరసన ర్యాలీ, ధర్నాను విజయవంతం చేయాలని చంద్రగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిలుపునిచ్చారు.చంద్రగిరి నియోజకవర్గ పరిధిలోని ఎంపీపీలు, జడ్పీటీసీలు, మాజీ సర్పంచ్‌లు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



## హనుమంత వాహనంపై శ్రీరామచంద్ర స్వరూపంలో గోకులానందుని దివ్య విహారం

కార్వేటి నగరం. మనం న్యూస్. జూన్ 11.భక్తులపై కరుణాకటాక్షాలు కురిపించిన శ్రీ వేణుగోపాలస్వామిగోవింద నామస్మరణలు, కర్పూరహారతులతో మారుమోగిన కార్వేటినగరంకార్వేటినగరం శ్రీ రుక్మిణి-సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం జరిగిన హనుమంత వాహనసేవ భక్తులను భక్తిపారవశ్యంలో ముంచెత్తింది. స్వామివారు శ్రీరామచంద్రుని అలంకారంలో హనుమంత వాహనంపై విరాజిల్లుతూ భక్తులకు దివ్య దర్శనమిచ్చారు.బ్రహ్మోత్సవాల ఆరో రోజు సందర్భంగా హనుమంతునిపై ఆసీనులైన శ్రీ వేణుగోపాలస్వామివారు త్రేతాయుగంలో శ్రీమహావిష్ణువు శ్రీరాముడిగా అవతరించిన మహోన్నత ఘట్టాన్ని స్మరింపజేశారు. స్వామివారి దివ్య మంగళవిగ్రహాన్ని దర్శించిన భక్తులు ఆనందభాష్పాలతో పరవశించిపోయారు.వాహనసేవ మార్గమంతా భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పిస్తూ తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు. భక్తజన బృందాల కోలాటాలు, చెక్కభజనలు, గోవింద నామసంకీర్తనలు, మంగళవాయిద్యాలు ఉత్సవానికి విశేష శోభను చేకూర్చాయి.ఆగమ శాస్త్రాల ప్రకారం హనుమంత వాహనంపై శ్రీరామ స్వరూపంలో దర్శనమిచ్చే స్వామివారిని సేవించడం ద్వారా భోగమోక్షాలు, జ్ఞానవిజ్ఞానాలు, అభయం, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని విశ్వసిస్తారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి గజవాహనంపై స్వామి వారు భక్తులను కటాక్షిస్తారు. 7వ రోజు శుక్రవారం ఉదయం సూర్యప్రభ వాహనం, రాత్రి చంద్రప్రభ వాహనంపై స్వామి వారు ఊరేగి భక్తులను ఆశీర్వదించనున్నారు. ఈ వాహనసేవలో సూపరింటెండెంట్ శ్రీ శ్రీనివాసులు రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ చెంగల్రాయులు, ఆలయ అర్చకులు, అధికారులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఎన్డీయే కూటమి ప్రభుత్వ రెండేళ్ల విజయోత్సవ మహాసభ విజయవంతం చేయండి

● టిడిపి మండల పార్టీ ప్రెసిడెంట్: వెంపటి శివకృష్ణమనాయుడు.



పిచ్చాటూరు జూన్ 11 మనం న్యూస్: ఎన్డీయే కూటమి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి పాలనకు రెండేళ్లు పూర్తి అయిన సందర్భంగా తిరుపతి సమీపంలోని దామినేడు వద్ద 12 జూన్ 2026న భారీ బహిరంగ ను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ ప్రతిష్టాత్మక విజయోత్సవ సభకు ముఖ్య అతిథులుగా మన గౌరవ ముఖ్యమంత్రి , గౌరవ ఉప ముఖ్యమంత్రి , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఎన్డీయే కూటమి అగ్ర నాయకులు విచ్చేయనున్నారు.తెలుగు గడ్డపై సరికొత్త ప్రగతి శకానికి నాంది పలికిన మన ప్రభుత్వ రెండేళ్ల సంక్షేమ, అభివృద్ధి విజయాలను ప్రజలకు చాటిచెప్పే ఈ మహాసభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఓ ప్రకటనలో తెలియజేశారు.

## ఒక్క ఉద్యోగం ఇవ్వలేని జగన్ డీఎస్సీ పై నిందలా! ఆనంద్ గౌడ్



తిరుపతి రూరల్ జూన్11మనం న్యూస్: వైకాపా అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి తన అధికారంలో ఉండంగా ఒక్క టీచర్ ఉద్యోగం ఇవ్వకుండా నేడు మెగాడిఎస్సి పై అనవసర నిందలు చేస్తున్నాడని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద గౌడ్ జగన్ తీరుపై తీవ్ర స్థాయిలో విడిచిపడ్డారు డీఎస్సీ పై బహిరంగ చర్చకు వచ్చే దమ్ము ధైర్యం వైకాపా పార్టీ ఉందా అని ఆయన ప్రశ్నించారు ఆధారాలుంటే కోర్టుకెళ్లాలి తప్ప అనవసర రాద్ధాంతం ఆరోపణలు చేయడం తగ్గదు ఆయన హితోపలికారు అదేవిధంగా కొనసాగితే తెలుగు యువత ఆధ్వర్యంలోమెగా డీఎస్సీ లో కోపం వచ్చిన అభ్యర్థులతో కలిసి నీ ఇంటిని ముట్టడిస్తామని వారు పిలుపునిచ్చారు స్పోర్ట్స్ కోట గురించి జగన్మోహన్ రెడ్డి వైకాపా పార్టీ చేస్తున్నవి పూర్తిగా నిరాధారమైన ఆరోపణలని సందర్భంగా కొట్టి పారేశారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి వారం నంచే నిరుద్యోగ యువతకు అండగా నిలబడుతూ, వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు ఓర్వలేక బురదజల్లేందుకు గొడ్డలి బ్యాచ్ ఏకైక లక్ష్యంగా పెట్టుకుంది.నిరుద్యోగులకు ఎలాగైనా ఉద్యోగాలు రాకూడదనే దుర్బుద్ధితో డీఎస్సీ పై 240 కోర్టులో కేసు వేశారని వేశారు... గౌరవ న్యాయస్థానాలు ప్రభుత్వ విధానాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో గొడ్డలి పార్టీకి కోర్టులో చంప దెబ్బలు తగిలాయనిఆధారాలు లేని ఆరోపణలతో, విష ప్రచారం మొదలుపెట్టారని మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు ఉద్యోగం సంపాదించిన వేలాది మంది నిరుద్యోగుల శ్రమనీ, వారి తల్లదండ్రుల కష్టాన్నిఅవమానించేలా ఉంది.ఐదేళ్ల పాలనలో నిరుద్యోగులను 'జాబ్ క్యాలెండర్ పేరుతో మోసం చేసిన జగన్ కూటమి ప్రభుత్వం148 రోజుల్లో రికార్డు స్థాయిలో 16,347 ఉపాధ్యాయ పోస్టులు విజయవంతంగా భర్తీ చేయడంతో జీర్ణించుకోలేకపోతున్నార. రన్ని వారన్నారు నిరుద్యోగుల్లో లేనిపోని అనుమానాలు సృష్టించి ప్రభుత్వంపై బురద చల్ల ద్వారా రాజకీయ ప్రయోజనాలు పొందాలనివైకాపా చూస్తుందని వారన్నారు

## శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో అప్సానాకు ఎంఏ (హిందీ) పట్టా




చంద్రగిరి జూన్11మనంన్యూస్: శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం 65వ స్నాతకోత్సవ వేడుకల్లో చంద్రగిరి మండలం ముంగిలిపట్టు కొత్తపల్లికి చెందిన ఎం.జెడ్. అప్సానా ఎంఏ (హిందీ) పట్టాను అందుకుని ప్రతిభ చాటుకున్నారు. 2020-2022 బ్యాచ్‌కు చెందిన ఆమె మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ (హిందీ) కోర్సును విజయవంతంగా పూర్తి చేయగా, విశ్వవిద్యాలయం నిర్వహించిన స్నాతకోత్సవంలో అధికారికంగా పట్టా ప్రదానం చేశారు.ఎం.కె. జమీవుల్లా కుమార్తె అయిన అప్సానా సాధించిన ఈ విజయంపై కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఉన్నత విద్యలో ఆమె సాధించిన ఈ ఘనత యువతకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.

## ట్రాక్టర్ ఢీకొని యువకుడు మృతి



పూతలపట్టు జూన్ 11 మనం న్యూస్:ట్రాక్టర్ ఢీకొన్న ప్రమాదంలో స్కూటర్లో వెళ్తున్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన గురువారం రాత్రి 9:30 గంటలకు బాటగంగమ్మ మిట్టూరు సమీపానఈ సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల వివరాల మేరకు పూతలపట్టు మండలం కొత్తకోట పంచాయతీ మన్నారు పల్లె దళిత వాడకు చెందిన బాబు(32) స్వగ్రామానికి వెళ్లడానికి స్కూటర్ పై వెళుతుండగా ప్రమాదం చోటుచేసుకుంది ఈ సంఘటనలో బాబు రక్త గాయాలతో రోడ్డుపై పడి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు పూర్తి పూర్తి వివరాలు తెలియవలసి ఉంది

## ట్రాన్స్‌జెండర్‌లకోసం దర్బార్ కార్యక్రమం

● ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు ట్రాన్స్‌జెండర్‌లకు చేరాలి ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ



సూళ్లూరుపేట జూన్11 మనం న్యూస్: తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్‌లతో ఎమ్మెల్యే ప్రత్యక్షంగా సమావేశమై వారి సమస్యలు, అవసరాలు అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, మీ సమస్యలు ఏమైనా ఉంటే నిర్భయంగా నాకు తెలియజేయండి, ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలు మీకు చేరేలా చర్యలు తీసుకుంటాం. అర్హులైన ట్రాన్స్‌జెండర్‌లకు టిడ్కో గృహాలలో ఒక బ్లాక్ కేటాయించే అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.ట్రాన్స్‌జెండర్‌లకు గౌరవప్రదమైన జీవనం కల్పించడం, ఉపాధి అవకాశాలు పెంపొందించడం మరియు ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల్లో వారికి ప్రాధాన్యత కల్పించడం కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ట్రాన్స్‌జెండర్ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తవణంపల్లి మండలం లోని మామిడి గుజ్జు పరిశ్రమలను పరిశీలించిన

● జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్ర



తవణంపల్లి జూన్ 11 మనం న్యూస్: తవణంపల్లి మండలంలోని గుజ్జు పరిశ్రమలను తనిఖీ చేసిన చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ రాజేంద్ర ఈ సందర్భంగా గురువారం ఉద్యాన అధికారి , జి.సతీష్ఉద్యాన సహాయసంచాలకు, కోటేశ్వరరావు తహసిల్దార్ మాధవ రాజు పాల్గొన్నారు ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ట్రాక్టర్లు వెయిటింగ్ లేకుండాచూసుకోవాలని,ఏ రోజు ధర ఆ రోజు ఫ్యాక్టరీ వద్దడిస్ప్లేచేయాలని,రైతుల వద్ద సరైన ధరకే కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఉద్యాన అధికారిని, సాగరిక ఉన్నారు

## మహారాజపురంలో రీసర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లాజాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్



చిత్తూరు, జూన్ 11మనం న్యూస్:విజయపురం మండలం మహారాజపురం గ్రామంలో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ గురువారం పరిశీలించారు. సర్వే పనుల పురోగతి, భూ రికార్డుల నమోదు విధానం, క్షేత్రస్థాయి అమలును ఆయన పరిశీలించి అధికారులకు అవసరమైన సూచనలు చేశారు.అనంతరం గ్రామ రైతులతో నేరుగా మాట్లాడి రీ-సర్వే ప్రక్రియపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భూ హద్దులు, రికార్డుల నమోదు, ఇతర సమస్యలపై రైతులు తెలిపిన అంశాలను శ్రద్ధగా విని, పారదర్శకంగా మరియు తప్పులకు తావులేకుండా సర్వే ప్రక్రియ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## అపోలో ప్రభుత్వ ఆసుపత్రిలో విజయవంతంగా మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు



చిత్తూరు, జూన్ 11 మనం న్యూస్ : నడవలేని స్థితికి చేరుకున్న ఇద్దరు నిరుపేద రోగులకు అపోలో జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు విజయవంతంగా మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహించి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపారు. లక్షల రూపాయలు ఖర్చయ్యే ఈ క్లిష్టమైన ఆపరేషన్లను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించి వారికి మళ్లీ స్వయంగా నడిచే అవకాశాన్ని కల్పించారు.యాదమర్రి మండలం చిన్నంపల్లె గ్రామానికి చెందిన ఎం. చల్లయ్య (76) తీవ్ర మోకాళ్ల నొప్పితో చాలా కాలంగా ఇబ్బందులు పడుతున్నారు. అపోలో జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు ఆయనకు పూర్తి మోకాళ్ల మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. ఆపరేషన్ జరిగిన మరుసటి రోజు నుంచే ఆయన నెమ్మదిగా నడవడం ప్రారంభించడం విశేషం. అనంతరం ఫిజియోథెరపీ నిపుణుల పర్యవేక్షణలో కోలుకుని ఆనందంగా ఇంటికి వెళ్లారు.ఈ సందర్భంగా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రంగనాథ్ బి.జి. మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించడంలో ఇలాంటి విజయవంతమైన శస్త్రచికిత్సలు కీలక పాత్ర పోషిస్తున్నాయని, అత్యాధునిక వైద్య సేవలను నిరుపేదలకు అందుబాటులోకి తీసుకురావడమే మా లక్ష్యం అని తెలిపారు.